విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 29, అక్టోబరు 2024

ప్రైవేట్ వసతిగృహాలపై చర్యలు తీసుకోవాలి-ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-గుంతకల్లు: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణం టీటీడీ కళ్యాణ మండపంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు వి. వినోద్ కుమార్ అదేవిధంగా నియోజకవర్గ కోశాధికారి పి.అఖిల్ మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గ వ్యాప్తంగా కూడా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ప్రైవేట్ హాస్టల్స్ నిర్వహించే విద్యార్థిలతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల పిలుస్తున్నారు. అదేవిధంగా గుంతకల్ పట్టణంలో ప్రభుత్వ మెడకల్ కళాశాల ఏర్పాటు చేయాలి అదేవిధంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ఎస్సి, ఎస్టి మైనార్టీ వసతి గృహాలను విజిట్ చేయాలి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను అరికట్టాలి అదేవిధంగా గుంతకల్ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులు విద్యను అభ్యసించుకోకుండా సరైనటువంటి టీచర్స్ లేని పక్షంలో విద్యార్థులందరూ కూడా ఇబ్బందులకు గురవుతున్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు ర్యాంకులు వస్తు మన ప్రభుత్వ పాఠశాలలకు ర్యాంకులు రావడంలో విద్యాశాఖ అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు కావున తక్షణమే చర్యలు తీసుకోవాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి శ్రీకారం చుడతామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షు కార్యదర్శి బి.రోహిత్ కుమార్, బి.శివమణి , పట్టణ కోశాదికారి వై. రాజ్ కుమార్, డిగ్రీ కళాశాల నాయకులు షమీర్ , జూనియర్ కళాశాల ప్రధాన కార్యదర్శి షక్షావలి, పట్టణ నాయకులు రాజేష్, ఎర్రి స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పర్యటనకు తరలిరండి

సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పిలుపు

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం జిల్లా రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈనెల 29, 30 తేదీల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తో పాటు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, డి.జగదీష్ పాల్గొంటున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29న గుత్తి, పత్తికొండ,గుంతకల్ ప్రధానంగా గుంతకల్ బ్రాంచ్ కెనాల్, తుంగభద్ర కాల్వలు పరిశీలిస్తారన్నారు. ఉరవకొండ హంద్రీనీవాకు సంబంధించి గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు విఫలమవడంతో కాలువను వెడల్పు రెండింతలు వెడల్పు చేయాలని పరిశీలించడం జరుగుతుందన్నారు. గత రోజులుగా వర్షాలు ఎక్కువ పడడంతో పంటలు పరిశీలించి నష్టపోయిన రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. ఈ విషయాలపై ఉరవకొండ లో విలేకరుల సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 30వ తేదీ అనంతపురం పట్టణంలో సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు విలేకరుల సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లాకు సంబంధించినటువంటి శాఖల సమావేశం, పల్లెనిద్ర, రైతుల సమస్యలు, ప్రభుత్వాలు ఇచ్చిన హామీలపై చర్చించి కార్యాచరణ రూపుదిద్దుకోవడానికి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంత జిల్లా రెండు రోజుల పర్యటనలో సిపిఐ నియోజకవర్గ, మండల స్థాయి, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజు పిలుపు

విశాలాంధ్ర-అనంతపురం: స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో అనంతపురం ఆటో డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు రాజు అధ్యక్షతన ఆఫీస్ బేరర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకులేటి మల్లికార్జున మాట్లాడుతూ... ఈ నెల 31 న జరుగనున్న ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రతి ఆటోస్టాండ్‌లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల కోసం 1920 నుండి ఇప్పటివరకు అనేక కార్మిక చట్టాలను సాధించిందన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్నారని వీటిని ఎదుర్కోవడానికి డ్రైవర్లు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రవాణా రంగం పైన విధించిన 894 గేజిట్ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ భవిష్యత్తులో ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమలు ప్రైవేటీకరణ చేయకుండా నిర్వహించే కార్యక్రమాలలో ఆటోడ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్మికుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ నాయకులు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్ ట్రెజరర్ సురేష్ బాబు దుర్గాప్రసాద్ రమేష్ గోవిందు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం నుండి బహిష్కరించిన కౌన్సిలర్లు

విశాలాంధ్ర-గుత్తి: మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా చైర్మన్ వన్నూర్ బి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశం వాడి వేడిగా సాగింది. తమ వార్డులో తమకు తెలియకుండా అభివృద్ధి పనులు ఎలా చేస్తారని వైసీపీ మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులపై మండిపడ్డారు. వార్డులో తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని అధికారులపై మండిపడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడిన మాకే విలువ లేకుంటే ఇలాంటి సమావేశాలు ఎందుకని కమిషనర్ తో వాగ్విదానికి దిగారు. కౌన్సిలర్ల వాగ్వివాదంతో మున్సిపల్ కౌన్సిల్ హాల్ దద్దరిల్లింది. తమకు ప్రోటోకాల్ ప్రకారం సమాచారం ఇవ్వకుండా తమ వార్డుల్లో అభివృద్ధి పనులు చేసినందుకు తమకు ఈ కౌన్సిల్ సమావేశంతో సంబంధం లేదని, అభివృద్ధికి మేము ఎప్పుడూ ముందంజలో ఉంటామని,కానీ ప్రోటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యం ఉన్న అధికారుల నిర్లక్ష్యానికి వైసీపీ కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి బయటికి వెళ్లిపోయారు. కౌన్సిలర్లతో పాటు చైర్మన్,వైస్ చైర్మన్ లు కూడా కౌన్సిల్ సమావేశాన్ని బైక్ కట్ చేసి బయటికి వెళ్లిపోయారు.కౌన్సిల్ సమావేశం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోవడంతో అధికారులు ఏమి చేయలేక అలాగే ఉండిపోయారు.

వినియోగదారులపై ట్రూఆఫ్ చార్జీల పెనుభారం తగదు -సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: విద్యుత్ వినియోగదారులపై ట్రూ ఆఫ్‌చార్జీల పేరు తో రూ.6,072కోట్ల పెనుభారాన్ని రాష్ట్ర ప్రభుత్వం మోపనున్నదని సీపీఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట విద్యుత్ ఛార్జిలు తగించాలని, వ్యవసాయ మోటార్ల పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని రద్దు చేయాలనీ సీపీఐ నాయకులతో కలిసి నిరసన తెలియజేసి విద్యుత్ డీవిజినల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున మాట్లాడుతూ విద్యుత్ భారాలతో విద్యుత్ బిల్లులు కట్టలేక విద్యుత్ వినియోగదారులు సతమతమవుతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో సర్దుబాటు చార్జీలని, సరిచార్జీలని, ట్రూ ఆఫ్ చార్జీలని ఇలా అనేక రకాల పేర్లతో ప్రస్తుత అధికార ప్రభుత్వం రూ.6,072 కోట్లు జారీ చేసినా ఆదే శాలు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రూ ఆఫ్ చార్జీలకు తోడు మరో 11 వేల కోట్ల రూపాయలు వినియోగదారులపై భారం వేయడానికి ప్రభుత్వం సిద్ధం ఉందని, స్మార్ట్ మీటర్లను అమరచడానికి రంగం సిద్ధం చేసిందని, వెంటనే ఆ విధానాన్ని విరమించుకోవాలన్నారు. ఇప్పటికే సామాన్య మధ్యతరగతి కుటుంబాలు, చిన్న పరిశ్రమల యజమానులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ప్రభుత్వం ఆలోచించి విద్యుత్ వినియోగదారులపై భారలు పడకుండా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పుడే పెరిగిన విద్యుత్ భారలతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు ఎన్నికల్లో విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి ఈరోజు విద్యుత్ భారలు పెంచే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఈ విధానాన్ని విరమించుకోవాలని, ప్రస్తుత అధికార కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యవసాయ పంపు సెట్లకు మీటర్ల విషయమైతేనేమి, కొత్త మీటర్ల విషయంలో అయితేనేమి వ్యతిరేకంగా మాట్లాడి ఇచ్చి హామీలను విస్మరించారన్నారు. గత ప్రభుత్వం విధానాలే అవలంబిస్తుందని, కావున ప్రభుత్వ విధానాలు మార్చుకొని ప్రజానీకానికి విద్యుత్ వినియోగదారులకు అనుకూలంగా ఉండి విద్యుత్ పెంపు విషయాన్ని పునరాలోచించాలని, ఇదే విషయం ఇదే విధంగా కొనసాగితే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కోట్రెష్, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు తిప్పే స్వామి, నర్సింహులు, సీపీఐ రాయదుర్గం మండల కార్యదర్శి దుర్గన్న, సీపీఐ పట్టణ శాఖ కార్యదర్శులు రుద్రస్వామి, అమ్రేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో నీటి ట్యాంకులు పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్రంలోని గారబావి కాలనీలో గత కొద్ది కాలంగా నీటి ఎద్దడి ఎక్కువగా ఉండడంతో ఈవోఆర్డీ శైలజారాణి, సర్పంచ్ సుప్రియ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జనార్ధన్, మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల గారబావి కాలనీ లోని నీటి ట్యాంకులను సోమవారం పరిశీలించారు. నూతనంగా రెండు బోర్లను వేయడం జరిగిందని రెండు మూడు రోజుల్లో పైప్ లైన్ ఏర్పాటు చేసి గార బావి కాలనీలోని నీటి ట్యాంకులకు నీటిసరఫరా చేసి గార బావి కాలనీ వాసులకు నీటి ఇబ్బంది లేకుండా చేస్తామని అధికారులు కాలనీ వాసులకు చెప్పడం జరిగింది.

బెల్ట్ షాపులపై పోలీసుల దాడి

విశాలాంధ్ర-డీహిరేహాళ్: మండల కేంద్రాల్లో ఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ సీఐ వెంకట రమణ ఆధ్వర్యంలో మండల కేంద్రాలలో అక్రమంగా బెల్ట్ షాప్ లో నిర్వహించి మద్యం విక్రయిస్తున్న షాపులపై దాడి చేసి లింగప్ప అనే వ్యక్తి తన బంకు వద్ద 20 మద్యం బాటిలను అమ్ముతున్న విషయం తెలుసుకొని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో మెరుపు దాడి చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని 30వ వార్డు టీచర్స్ కాలనీలో సోమవారం దోమల నివారణ చర్యలను 30వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వ ఉన్నచోట దోమలు వృద్ధి చెంది కాలనీ వాసులు అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. కాలనీ ప్రజల ఆరోగ్య పరిరక్షణకై దోమల నివారణ చర్యల్లో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల చేత వర్షపు నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేసి, దోమల మందు పిచికారి చేయించామన్నారు.కాలనీలో తడి ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ వేయించమన్నారు.

కూలీలతోనే చెరువుకట్ట శుభ్రం చేయించాలి

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్రంలోని శ్రీ రంగరాయలు చెరువు కట్టకున్న ముళ్లపొదలు యంత్రాలతో తొలగిస్తున్నారు. యంత్రాలతో చెరువుకట్ట దెబ్బతినే పరిస్థితి ఉందని, చెరువు కట్టుకున్న ముళ్లపొదలను యంత్రాలతో కాకుండా కూలీలతో తొలగించాలని, కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ రామ్ చరణ్ యాదవ్ డిమాండ్ చేశారు. చెరువు నీటిమట్టం 75 శాతం ఉన్నందున కట్టకుండే రాళు కదలి గండి పడే అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి కూలీలతో కంప చెట్టు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు.

క్షిపణి సాంకేతికతలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: క్షిపణి సాంకేతికతలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై విద్యార్థులకు భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ సైంటిస్ట్ డి. శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్‌సైన్స్, మదనపల్లె కళాశాలలో ఐఈఈఈ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్సు అండ్ కంప్యూటర్ విజన్ అంశం పై అవగాహన సదస్సును చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధునిక సైనిక కార్యకలాపాలు, గతంలో సంప్రదాయ విధానాలపై ఆధారపడి ఉండేవి అని, అయితే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదుపరి తరం బాంబుల కార్యాచరణను మెరుగు పరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. ఏఐ లక్ష్య ఖచ్చితత్వాన్ని మెరుగుపరుస్తుంది. నిజ-సమయ డేటాకు అనుగుణంగా ఉంటుంది అని ఆయన అన్నారు. సైనిక కార్యకలాపాలను మరింత ఖచ్చితమైన మరియు ప్రభావవంతంగా ఈ టెక్నాలజీ చేస్తుంది అని అన్నారు. ఏఐ నిర్దిష్ట లక్ష్యాలను గుర్తించి, నిజ-సమయంలో విమాననమూనాలను సర్దుబాటు చేస్తుందన్నారు. ఈ సాంకేతికతలు అభివృద్ధి చెందుతున్నప్పుడు, ఆరోగ్య సంరక్షణ, ఆటోమోటివ్, రిటైల్, భద్రత వంటి రంగాలలో నూతన ఆవిష్కరణలలో కొత్త అవకాశాలు పరిశోధకులు పరిచయం చేస్తూనే ఉన్నారు. తెలివైన యంత్రాల సామర్థ్యాలు-భవిష్యత్తును పునర్నిర్వచించే ఏఐ కంప్యూటర్ విజన్‌లో అనేక మార్పులు చేకూరాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్, ఐఈఈఈ కో-ఆర్డినేటర్ డా. సి. కుమార్ పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతోనే సీజనల్ వ్యాధులు దూరం

విశాలాంధ్ర-ఉరవకొండ: సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, విషజ్వరాలు లాంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ముందస్తుగా పటిష్టవంతమైన చర్యలు తీసుకోవాలని ఉరవకొండ ఎంపీపీ నర సింహులు, ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముద్రించిన కరపత్రాలను సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా లార్వాదశలోనే అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతీ ఫ్రైడేను డ్రైడేగా పాటించేందుకు ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రజలు కూడా ఇళ్లలోని పూల కుండీల లో, కూలర్లలో, టైర్లలో, డ్రమ్ములలో, పాత్రలలో నిల్వఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. తద్వారా దోమలు పునరుత్పత్తి చెందకుండా దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు నివారించవచ్చని తెలిపారు. పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

రైతుకు సాయం అందించాలని తహసీల్దార్‌కు సీపీఐ వినతి

విశాలాంధ్ర-ఆత్మకూరు: కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగంగా పేర్కొన్న రైతుకు పెట్టుబడి సాయం వెంటనే అందించాలని సీపీఐ నాయకులు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం కొలువుతీరి 5 నెలలు పూర్తి అవుతున్న ఇంత వరకు ఇచ్చిన హామీ ఏమైందో చెప్పలేదని పేర్కొన్నారు. ఇంతవరకు పెట్టుబడి సాయం కానీ పంటల భీమా కానీ పూర్తిస్థాయిలో పంట నష్ట పరిహారం కానీ రైతుకు అందలేదని ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తక్షణమే రైతుకు అందాల్సిన పరిహారాన్ని ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేశారు. గత ఐదు ఏళ్ల కిందట జీడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటిని అందిస్తాం అన్న కల ఇంతవరకు నెరవేరలేదని వైకాపా ప్రభుత్వం దాని గురించి పట్టించుకోలేదని, ప్రారంభించిన పనిని తెలుగుదేశం పార్టీ హయాంలోనే నిర్మాణం అవుతుందా లేదా అన్న సంశయం నెలకొందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా జగన్ ప్రభుత్వం పేరూరు డ్యామ్ కు నీళ్లు అందించే ప్రక్రియను పట్టించుకోలేదని మేము అధికారంలోకి రాగానే కాలువ నిర్మాణం పనులు పూర్తి చేసి పేరూరు డ్యామ్ కు నీళ్లు అందజేస్తామని అప్పుడు ప్రతిపక్ష హొదాలో ఉన్న చంద్రబాబు నాయుడు కాలువ పనులు పరిశీలించి హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం కొలువుతీరిన ఇప్పటివరకు పేరూరు డ్యామ్ కాలువ నిర్మాణం విషయం ఏమైందో చెప్పలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు విషయంలో వెంటనే స్వర చూపి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,సిపిఐ మండల కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ ,సహాయ కార్యదర్శి బండారు శివ, రైతు సంఘం నాయకుడు రామాంజనేయులు, నల్లప్ప, వెంకటేష్, తదితరులు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

జీవిత గురువులు.. తల్లిదండ్రులే

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: జీవిత గుణపాఠాలు నేర్పే గురువులు తల్లిదండ్రులని శ్రీ బాలాజీ విద్యాసంస్థల కళాశాల చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్ పేర్కొన్నారు. సోమవారం రుద్రంపేట రోడ్డు లోని పివికెకే ఇంజనీరింగ్ కాలేజ్ (అటానమస్)లో **'మానవతా విలువలు-ఒత్తిడి నియంత్రణ'** అనే అంశం పైన మూడు రోజుల వర్క్‌షాప్‌ను చైర్మన్, జేఎన్టీయూ ఆంగ్ల అధ్యాపకురాలు డా. కె.బి చిత్ర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ బండి రమేష్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి దశలో అలవర్చుకోవాల్సిన విలువలు, పరిశోధనాత్మక విద్య, సాంకేతికతతో ఎలా ఎలా వినియోగించుకోవాలో విద్యార్థులకు క్లుప్తంగా తెలిపారు. యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. విలువల పరంపరలో వచ్చిన మార్పులను పాత తరానికి , నేటి తరానికి అనుసంధానిస్తూ.. సత్య అన్వేషణ మార్గాలను తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ బండి రమేష్ బాబు మాట్లాడుతూ.. సంపూర్ణమైన జీవితానికి కావలసిన మానవతా విలువలను వివరించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. డా.కె.బి చిత్ర మాట్లాడుతూ .నేటి సమాజంలోని ఒడిదుడుకులను ఎలా అధిగమించాలి , విద్యార్థి దశలో ఎదురయ్యే ఒత్తిడిని జయించి ఎలా ముందుకెళ్లాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మరియు హెచ్ అండ్ ఎస్ విభాగ అధిపతులు డాక్టర్ టి. లక్ష్మీనరసప్ప, డాక్టర్ కె. కిరణ్ కుమార్ రావు, బోధన , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నార్పలకి బస్టాండ్..షెల్టర్ ఎక్కడా..!

ఎండలోనే బస్సుల కోసం పడిగాపులు

విశాలాంధ్ర-నార్పల : చాలా కాలంగా నార్పలలో బస్టాండ్‌ను ఏర్పాటు చేస్తామని రాజకీయ నాయకులు,అధికారులు చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయని స్థానికులు అంటున్నారు. ప్రస్తుతం జనాబా పెరగడంతో అందకు తగిన మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, పాలకులు విఫలమవుతున్నారు. ఎంతో అవసరమైన బస్టాండ్, ప్రయాణికులు ఉండేందుకు షెల్టర్‌ను ఇక్కడ నిర్మించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు నార్పల కి స్కూళ్లు, కాలేజీలకు వస్తున్నారు. ఉదయం రావడం, సాయంత్రం వెళ్లే సమయంలో బస్సుల కోసం రోడ్డుపైనే నిరీక్షిస్తున్నారు. ఆ సమయంలో బస్టాండ్ ప్రాంత మంతా కిక్కిరిసి పోతుంది.దీంతో మిగితా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంకటాపురం, చెన్నంపల్లి, నాయనపల్లి క్రాస్, మద్దలపల్లి ప్రాంతాల్లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ పనుల నిమిత్తం నార్పలకు వచ్చి తిరిగి వెళ్లేందుకు బస్సుల కోసం మండుటెండలో రోడ్డుపైనే నిల్చుంటున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఎండలో నిల్చునేందుకు తీవ్ర ఇబ్బంది పడుతు న్నారు. ప్రతిరోజు నార్పల నుంచి 20 నుంచి 25 బస్సులు రాకపోకలు రావడం జరుగుతుంది. నార్పల బస్టాండ్ దుస్థితి మార్చడం లేదు. బస్టాండ్ మాట అటుంచితే కనీసం బస్ షెల్టర్‌నైనా ఏర్పాటు చేయక పోవడంపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికా రులు, పాలకులు స్పందించి బస్టాండ్, బస్ షెల్టర్ నిర్మాణానికి చర్యలు తీసుకో వాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మాంసపుశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్రంలో మాంసపు విక్రయశాల ఏర్పాటుకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. సోమవారం రోజు కూతలేరు సమీపంలో మాంసపు శాల ఏర్పాటుకు స్థలాన్ని ఈఓ ఆర్డి శైలజ రాణి, స్థానిక మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల పరిశీలించారు. మాంసం విక్రయం దారులు ప్రస్తుతం బహిరంగ ప్రదేశాల్లో విక్రయాలు సాగిస్తున్నారని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా తగిన చర్యలు తీసుకుంటున్నామని శైలజ రాణి, పంచాయతీ కార్యదర్శి శ్యామల తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ

విశాలాంధ్ర-ఉరవకొండ: రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.ఇ.బి.దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, యూనిఫామ్ ధరించి విధులకు హాజరు కావాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.నూతన భవనంలోకి చేరేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆస్పత్రి డాక్టర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన

విశాలాంధ్ర-యాడికి: అమర వీరుల సంస్మరణ వార్షికోత్సవాల్లో భాగంగా యాడికి మండల కేంద్రం శ్రీలక్ష్మీ చెన్న కేశవ ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి భారీ స్పందన లభించింది, ఈ రక్తదాన కార్యక్రమంలో 128 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తం దానం చేసిన రక్త దాతలకు యాడికి సిఐ ఈరన్న, క్లాస్ వన్ కాంట్రాక్టర్ సీనియర్ టిడిపి నాయకులు చవ్వ గోపాల్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు,మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాగింగ్..డ్రగ్స్‌తోనే జీవితాలు బుగ్గిపాలు

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్

విశాలాంధ్ర-అనంతపురం: మెడికల్ కళాశాలలోని సుశ్రుత హాలులో ప్రిన్సిపాల్ ఆచార్య డా.ఎస్.మాణిక్య రావు ఆధ్వర్యంలో మెడికోలకు ర్యాగింగ్, డ్రగ్స్ నివారణ, హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంత జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్,జిల్లా ఎస్పీ జగదీష్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్, జిల్లా ఎస్పీ జగదీష్ లు మాట్లాడుతూ... సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే అందమైన విద్యార్థి జీవితం నాశనం అవుతుందని, జీవితంలో ఏ కళాశాలలో కూడా మీకు ప్రవేశం ఉండదని, జైలు జీవితం కూడా అనుభవించవలసి వస్తుందని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి జోలికి యువత పోకుండా, మంచి మానవ సంబంధాలను కలిగి ఉండాలని తెలిపారు. టూ వీలర్స్ నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, వేగం కంటే ప్రాణం మిన్న అని, వాహనాలు నడిపేటప్పుడు, మనకోసం మన కుటుంబం ఎదురు చూస్తూ ఉంటుందన్న విషయాన్ని విషయాన్ని ప్రతి విద్యార్థి ఆలోచించుకోవాలన్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ మెడికల్ కళాశాల ర్యాగింగ్ రహిత కళాశాలగా ఉందని చెప్పడానికి గర్వపడుతున్నానని, దానికి యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటుచేసి, నిరంతరం ఉపాధ్యాయుల పర్యవేక్షణ తప్పనిసరి చేసామని, ఫిర్యాదుల స్వీకరణ కోసం కూడా ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేసి నిఘా ఉంచామని, సీనియర్ విద్యార్థులలో కూడా సత్ప్రవర్తన కారణంగా మా కళాశాలలో ర్యాగింగ్, డ్రగ్స్ లాంటి వాటికి చోటు లేదని తెలిపారు. విద్యార్థులు నిబంధనలను అతిక్రమించి సంఘ విద్రోహ కార్యకలాపము లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆ తరువాత జిల్లా జడ్జ్ మరియు ఎస్పీకి బాయ్స్ మరియు గర్ల్స్ హాస్టల్ లను అందులో ర్యాగింగ్ నివారణ కోసం తీసుకున్న చర్యలను ప్రత్యక్షంగా తీసుకువెళ్లి చూపించారు. ఈ సందర్భంగా జడ్జ్ మరియు ఎస్పీ కళాశాలలో తీసుకున్న ఏర్పాట్లకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ తెలుగు మధుసూదన్, ఫోరెన్సిక్ హెచ్ ఓ డి ఆచార్య డాక్టర్ శంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ గాలేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ లో చేరిన సిపిఎం నాయకులు

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: హిందూపురం పట్టణంలోని సీపీఐ తాలూకా కార్యాలయంలో సీపీఐ జిల్లాకార్యదర్శి ఎం.వేమయ్యయాదవ్ఆధ్వర్యంలో సోమవారం సిపిఎం పార్టీలో పనిచేస్తున్న పరిగి మండల నాయకుడు లింగారెడ్డి, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ రామకృష్ణ, చిలమత్తూరు మండల సిఐటీయు అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు సీపీఐతీర్థం పుచ్చుకున్నారు.వారికి సీపీఐ జిల్లా కార్యదర్శి వెమయ్య కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈకార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి హిందూపురం వినోద్ కుమార్, సిపిఐ కార్యవర్గ సభ్యులు కె.వి చలపతి, చౌలురు రవికుమార్, సమీవుల్లా, కమల్ భాష, చిలమత్తూరు సీపీఐ మండల పార్టీ నాయకుడు గోవింద్ రెడ్డి,నూర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాయల చెరువులో విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని రావులచెరువు ఉపకేంద్రం పరిధిలో గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రూరల్ ఏఈ. జానకి రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపకేంద్రంలో మరమ్మత్తులు నిర్వహణ ఉన్నందున మంగళ వారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తును నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున రైతులు ప్రజలు గమనించి సహకరించాలని వారు కోరారు.

టపాసు విక్రయ కేంద్రాల స్థలం పరిశీలించిన ఆర్డీవో మహేష్

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 29, 30వ తేదీ దీపావళి పండుగను పురస్కరించుకొని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానం లో ఏర్పాటు చేసే టపాసుల విక్రయ దుకాణ స్థలమును వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో లైసెన్స్ కలిగిన ఏడు మందికి మాత్రమే టపాసుల విక్రయ అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే సమావేశంలో విద్యుత్తు, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఫైర్ విభాగాలతో తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, విద్యుత్ సర్క్యూట్ కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అక్కడి వారికి తెలియజేశారు. ప్రతిదుగ దుకాణానికి మూడు అడుగుల దూరం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాన్ని కొనిస్తుందని తెలిపారు. అదేవిధంగా టపాసుల స్టాకును పట్టణానికి దూరంగా ఒకచోట ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అవసరమున్నప్పుడే స్టాకులు తెప్పించాలని తెలిపారు. ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగకుండా అన్ని ప్రభుత్వ అధికారులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కేవలం ఇనుప రేకుతో కూడినటువంటి గదులను నిర్మించాలని తెలిపారు. ప్రతి దుకాణం దగ్గర నీరు ఇసుక తప్పనిసరిగా ఉండాలన్నారు. తదుపరి పాటించాల్సిన పలు సూచనలను జాగ్రత్తగా వివరించడం జరిగిందని తెలిపారు. వీరి వెంట ఎమ్మార్వో నటరాజ్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఫైర్ ఆఫీసర్ రాజు, సిఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్ప, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే టపాసులు విక్రయించాలి-ఆర్డీవో

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 30వ తేదీ నరక చతుర్దశి, 31వ తేదీ దీపావళి సందర్భంగా డివిజన్ పరిధిలోని ప్రజలందరూ కూడా దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అదేవిధంగా లైసెన్స్ కలిగిన టపాసు అమ్మ కప్పు దారులు నియమ నిబంధనల ప్రకారమే టపాసులను విక్రయించాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో సమావేశ భవనంలో అనుమతి పొందిన టపాసుల విక్రయ దారులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, స్థానిక ఎమ్మార్వో నటరాజ్, ఫైర్ ఆఫీసర్ రాజు. వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప, ముదిగుబ్బరూరల్ సీఐ. శ్యామ్ రావు పాల్గొని స్థానిక ప్రభుత్వ క్రీడా మైదానంలో టపాసుల విక్రయ పద్ధతి పై పలు విషయాలను తెలియజేశారు. అనంతరం ఆర్డిఓ మహేష్ మాట్లాడుతూ ఎక్కడ కూడా ఎటువంటి సంఘటనలు జరగకుండా, సాఫీగా జరిగే విధంగా సహకరించాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా సూచించిన నియమాలను తప్పక పాటించాలని తెలిపారు. ప్రతి టపాసు విక్రయించే దుకాణమునకు, మరొక దుకాణమునకు మూడు మూడు అడుగుల దూరం ఉండాలని తెలిపారు. తెచ్చిన టపాసుల స్టాకును పట్టణానికి దూరంగా ప్రత్యేకమైన ఓ గోడౌన్ లేదా ప్రత్యేకమైన గదిలో ఉంచాలని తెలిపారు. అపరిచితులు రాకుండా చూసుకోవాలని, అగ్గిపెట్టె, కిరోసిన్ పెట్రోల్ లాంటివి ఉండరాదని తెలిపారు. గ్రౌండ్లో ప్రథమ చికిత్స కేంద్రము తో పాటు అగ్నిమాపక కేంద్రం కూడా ఉంటుందని తెలిపారు. ప్రతి లైసెన్స్ టపాసు విక్రయదారుడు విద్యుత్తు, ఫైర్, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులతో తప్పక అనుమతి తీసుకోవాలని తెలిపారు. ప్రతి దుకాణానికి కరెంటు అమర్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి దుకాణంలో రెండు బకెట్లో ఇసుకలు, రెండు బకెట్లో నీరు తప్పక ఉండాలని తెలిపారు. డివిజన్ పరిధిలోని ఐదు మండలాలలో మొత్తం 20 మంది మాత్రమే టపాసుల విక్రయము కొరకు అనుమతి పొందాలని తెలిపారు. ఇందులో ధర్మవరం ఏడు దుకాణాలు, బత్తలపల్లి రెండు దుకాణాలు, ముదిగుబ్బ ఏడు దుకాణాలు, తాడిమర్రి ఒక దుకాణం, చెన్నై కొత్తపల్లి మూడు దుకాణాలు కలవని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏఓ- కతీ జూన్ కుబ్రా డివిజన్ పరిధిలోని ఎమ్మార్వోలు స్వర్ణలత, నారాయణస్వామి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మృతునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొత్తచెరువు:కేసాపురం పంచాయతీలోని వెంకటాపురానికి చెందిన టీడీపీ నాయకుడు లెక్కల చెన్నప్ప అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఈ విషయం ఎమ్మెల్యే పల్లె సింధూర తెలియడంతో గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మీరు ధైర్యంగా ఉండాలని సూచించారు. పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు వెంకటేశు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శివ, తదితరులు పాల్గొన్నారు.

30న కౌన్సిల్ సమావేశం-మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు ఈనెల 30వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కౌన్సిల్ సమా వేశంలో అజెండాలోని 44 అంశాలపై కౌన్సిలర్ల ద్వారా చర్చించి తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. తదుపరి పట్టణంలోని 40 వార్డులలో గల సమస్యలపై కూడా చర్చించడం జరుగుతుందని తెలిపారు. కావున కౌన్సిలర్లు సకాలంలో హాజరుకావాలని వారు కోరారు.

బ్యాంక్‌లు సందర్శించిన విద్యార్థులు

విశాలాంధ్ర-ఆగళి: మండల కేంద్రం లోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ,కర్ణాటక బ్యాంకులను సోమవారం ఆదర్శ పాఠశాలవిద్యార్థులు సందర్శించారు.పాఠశాలలో 9, 10,11,12, వ తరగతి లో ఒకేషనల్ కోర్స్ నందు ఐటీ, ఐటిఇఎస్ (ఇిఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎనెబుల్ సర్వీస్‌లి) చదువు తున్న విద్యార్థులు ఇండస్ట్రీయల్ విజిట్‌లో భాగంగా స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ,కర్ణాటక బ్యాంకులను సందర్శించారు. పాఠశాలలో కంప్యూటర్ థియరీగా నేర్చుకున్న విద్యార్థులు ప్రాక్టికల్‌వర్క్‌ను నెరుగా గమనించడం ప్రాక్టికల్‌గా వర్క్ గురించి బ్యాంకు ఉద్యోగులతో అడిగి తెలుసుకొన్నారు. ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులకు ట్రైనింగ్ ఎక్స్ పీరియన్స్, నాలెడ్జ్ పెంపొందించుకుంటారని ప్రిన్సిపాల్ జాఫర్ ఒకేషనల్ టీచర్ చంద్ర బాబునాయుడు తెలిపారు.కంప్యూటర్ కోర్స్ ఆదర్శ పాఠశాలలో ఉండటం విద్యార్థులకు వారి భవిష్యత్తు కు పునాది గా ఉంటుందని కొనియాడారు.

వాల్మీకి మహర్షి జయంతిలో..

విశాలాంధ్ర-గుడిబండ: పూజారిపల్లిలో శ్రీవాల్మీకి మహర్షి జయంతి ఉత్సవ వేడుకలు సోమవారం ఘణంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి వేటగాడి నుండి మహర్షి గా ఎదిగిన తీరును కొనియాడారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప, క్లస్టర్ ఇంచార్జీ లక్షీనరసప్ప,కొంకల్లు రామాంజనేయులు, మాజీ సర్పంచ్ హనుమంతరాయప్ప, టీడీపీ నాయకులు శ్రీరామప్ప,నటరాజు, గోవింద రాజు, రామకృష్ణ, భోజరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: మండల పరిధిలోని టి.డి పల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గ వాల్మీకి అధ్యక్షుడు చింతపండు మోహన్,రొళ్ల వాల్మీకి కిరణ్, గొట్టుగురికి శ్రీనివాస్,అడ్వకేట్ పుట్ట కామప్ప, ఇతరులు హాజరై వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.జ్యోతి ప్రజలను చేశారు. గ్రామంలో మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతులను తీసుకువచ్చి ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి రామాయణాన్ని రాసి సంస్కృత భాషకు ఆదికవిగా గుర్తింపు పొందిన మహర్షి వాల్మీకి అన్నారు. ప్రతిఒక్కరూ మంచి మార్గంలో నడిచేవారవుతారని కొనియాడారు.

కోనేరు శుభ్రతపై ఆలయ అధికారుల నిర్లక్ష్యం వీడాలి

విశాలాంధ్ర-కదిరి: శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అధికారుల నిర్లక్ష్యం వీడాలని జనసేన పార్టీ కదిరి పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ కుటాల. డిమాండ్ చేశారు. నిత్యం శ్రీవారి దర్శనార్థం పొరుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారని కోనేరు (పుష్కరిణీ) స్నానం ఆచరించి స్వామి దర్శనం చేసుకోవడం ఆనవాయి తీన్నారు.కోనేరు అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వం ఉన్న కోనేరును నాశనం చేసి దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు కేటాయించిన రూ.2.13 కోట్ల నిధులను దుర్వినియోగం చేశారని తెలిపారు.ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చొరవ తీసుకొని కోనేరుని అభివృద్ధి చేయడమే కాకుండా గోశాల ఏర్పాటు చేయాలని కోరారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో విద్యార్థుల ప్రతిభ



విశాలాంధ్ర-బుక్కపట్నం: జిల్లా స్థాయిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్,పవర్ లిఫ్టింగ్‌లో బుక్కపట్నం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లుపాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు 10,9వ తరగతి విద్యార్థులు ఈనెల 26న అనంతపురంలోని డీఎస్ఎ ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో 89 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో 10 వ తరగతి విద్యార్థి గణేష్ రెడ్డి, 81 కేజీల విభాగంలో ముక్తియార్ , అండర్ 19 పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 68 కేజీల విభాగంలో 10వ తరగతి విద్యార్థి మంజునాథ్, 50 కేజీల విభాగంలో మోహన్ కృష్ణ జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరు నవంబర్ నెల రెండవ తేదీన తెనాలిలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పీడి నాగరాజు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

చురుగ్గా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-గుడిబండ: చిగతుర్పిలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భోజ రాజు ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ రూ.100లు సభ్యత్వంతో రూ.5 లక్షల బీమా సౌకర్యం పార్టీ కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, లాయర్ శివకుమార్,జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు వరప్రసాద్, వెంకటరమణ, మారుతి, నాగలింగప్ప, చంద్రప్ప ముద్దప్ప కృష్ణమూర్తి,మంజునాథ్,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించండి-ఎమ్మెల్యే పల్లె సింధూర

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రజల సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర అధికారులకు ఆదేశించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు వాటికి పరిష్కారం చూపాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుంచి అధికారులు కానీ ,స్థానిక ప్రజా ప్రతినిధులు కానీ ఎవరైనా లంచం తీసుకున్నట్లు తన దృష్టికి తీసుకువస్తే అలాంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విద్యుత్ ,త్రాగునీరు, పారిశుధ్యం ,రెవిన్యూ, సమస్యలపై పిర్యాదులు స్వీకరించారు. వీటికి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. కొత్త చెరువు లోని బీసీ వసతి గృహం శిథిలావస్థకు చేరుకొని వర్షం వస్తె మొత్తం కారుతుందని, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు ,టిడిపి నాయకులు కిరణ్ ,చికెన్ సెంటర్ వెంకటేష్, పెద్దన్న, గోపాల్, తాహసిల్దార్ నీలకంఠారెడ్డి, ఎంపీడీవో నటరాజు, వ్యవసాయ అధికారి నటరాజు, ఏపీఓ నాగిరెడ్డి మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దళితుల భూములపై రియల్టర్లకన్ను...

ప్రాణ రక్షణ కల్పించాలంటూ ఆర్డీవోకి దళితుల మొర

విశాలాంధ్ర-పెనుకొండ: కియా పరిశ్రమ రావడంతో ఎర్రమంచి, దుద్దేబండ, గుట్టూరు, పంచాయతీ గ్రామాల్లో భూముల ధరలు కోట్లాది రూపాయలు పలకడంతో, భూములపై రియాల్టర్లు కన్ను పడింది. స్థానికంగా ఉపాధి దొరకకపోవడంతో, ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిన దళితుల భూములు కాజేసేందుకు ఇదే అదనగా భావించిన కొందరు రియల్టర్లు భూములకు కంచరవేస్తున్నారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో, చంద్రగిరి గ్రామానికి చెందిన మాదిగ గుజ్జారి గాడు వారసులు, గౌరమ్మ,వెంకట లక్ష్మమ్మ, లక్ష్మమ్మ,గోపాల్, ముత్యాలమ్మ,లు స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రాన్ని అందజేశారు. వినతిపత్రంలో వారు పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. మా తాత గారైన మాదిగ గుజ్జారి పేరు మీదగా 454 సర్వే నంబర్లో,50ఎకరాల 60 సెంట్లు విస్తీర్ణం ఉంది. గుజ్జారి గాడు పేరు మీదగా డైక్లాట్ ప్రాపర్టీ గా, మా పూర్వీకులు నుండి సదరు భూమిపై సర్వహక్కులు, అనుభవం కలిగి ఉన్నాము.ఇటీవల కొందురు రియల్టర్లు చంద్రగిరి రవీందర్ రెడ్డి, చంద్రగిరి సోమశేఖర్ రెడ్డి, అమ్మవారి పల్లి ప్రసాద్ రెడ్డి, గొందిపల్లి అభిషేక్ అలియాస్ చిన్న.సదరు భూమికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తుల ద్వారా,అగ్రిమెంట్లు వేసుకొని భూమిలో ప్రవేశించి ఆక్రమణకు ప్రయత్నాలు చేస్తున్నారు. తాము పలుసార్లు రియాల్టర్లు దౌర్జన్యాలను అడ్డుకుంటున్నప్పటికీ, వారి ప్రయత్నాలు విరమించక. తమపై దాడులు చేస్తూ, తమను హతమార్చాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మాకు తగు న్యాయం చేయాలని అదే విధంగా, తమపై దాడులకు దిగుతున్న రియల్టర్ల పై చర్యలు తీసుకొని ప్రాణ రక్షణ కల్పించవలసిందిగా కోరుతున్నాము.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆ..నలుగురే..!!

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ ఎస్) నిర్వహించగా ఆ నలుగురు అధికారులే హాజరయ్యారు. ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకముగ చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యానికి వెలవెలబోయింది. ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాలలో తప్పనిసరిగా అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు సారీ చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యానికి కొట్టు వచ్చినట్లు కనబడుతుంది. కేవలం ఆ నలుగురు అధికారులు తప్ప మిగిలిన అన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవడం విమర్శలకు దారితీస్తుంది, మండల పరిషత్ కార్యాలయంలో హాజరయ్యారేమో నని పరిశీలించగా అక్కడ ఆన్లైన్ రాక పోవడంతో వీడియో ఆన్ చేసిందే లేదు, అధికారులు కన పడిందే లేదు, ఇటీవల కురిసిన వర్షాలకు మండల స్థాయిలో నష్టపోయిన రైతులు, ప్రజలు సమస్యలపై వచ్చి అధికారులు రాకపోవడంతో హుసూర మంటూ వెనుతిరిగి వెళ్లిపోయారు, పూజా సమస్యలు పరిష్కారం కోసమే ఏర్పాటు చేసిన ఈ పరిష్కార వేదికలో అధికారులు రాకపోవడం ఏమిటని మండల ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఆ వేదికలో తహసిల్దార్, విద్యాశాఖ, అంగన్వాడి, కార్యదర్శి, తప్ప ఇతర శాఖ అధికారులు మచ్చ కైనా కనపడలేదు, కనీసం మండల స్థాయి అధికారులు రాకపోయినా ఆ శాఖకు సంబంధించిన ఏ ఒక్క అధికారి అయిన రావాల్సి ఉండగా, దుమ్మా కొట్టడం పొరపాటుగా మారిపోయింది, ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశాలిస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారము కాదు . ఏది ఏమైనా ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయముగా అధికారులు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఉద్యోగులు ప్రజా శ్రేయస్సు కోసం బాధ్యతాయుతంగా పని చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రభుత్వ పని దినాల్లో నిర్దిష్టమైన సమయంలో విధులకు హాజరుకావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ సచివాలయం ఉద్యోగులకు సూచించారు. సోమవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి 1, 2 వార్డు సచివాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు అక్కడ పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ పని చేసే ఉద్యోగులు కొంతమంది గైర్హాజరు కావడంతో సంబంధిత రిజిస్టర్ బుక్ లో వారికి సెలవు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ ప్రజల కోసం బాధ్యతాయుతంగా ఉద్యో గులు పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల కోసం మనమం తా బాధ్యతతో పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని వారికి సూచించారు. సమస్యలతో సచివాలయానికి వచ్చిన వారిని గౌరవించి కూర్చోపెట్టుకొని పనులు చేసి పెట్టాలని సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో చాలా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సచివాలయ ఉద్యోగులు పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు ఎమ్మెల్యే తో పాటు కమిషనర్ ప్రహ్లాద ,నరసింహులు ,సిబ్బంది,టీడీపీ నాయకులు సామ కోటీ ఆదినారాయణ బేకరీ నాయుడు ,దేవేంద్ర ,తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక ఎన్డీఏ కార్యాలయం లో జర్నలిస్ట్అసోసియేషన్ ఆఫ్ఆంధ్రప్రదేశ్ (జాప్) యూనియన్ సభ్యులకు దీపావళి పండగ సందర్భంగా వైద్యఆరోగ్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు దీపావళి శుభాకాంక్షలతో నిత్యవసర సరుకులు పంపిణీ ఎన్డీఏ కార్యాలయ ఇంచార్జ్ హరీష్‌బాబు, బిజెపి నాయకుడు రాజారెడ్డిలు సోమవారం పంపిణీ చేశారు. అనంతరం వారు వీమాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత శక్తివంతమైనటువంటి జర్నలిజంలోనిఅందరికీ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తరపున మీ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ సభ్యులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ బద్ధమైన ఒక వ్యవస్థగా ఉన్న జర్నలిజం ప్రభుత్వానికి ప్రజలకు గా ఉంటూ, సమాజ హితం కోరి, సమాజంలో సామాజిక చైతన్యం కోసం ప్రయత్నం చేస్తున్నటువంటి మీ అందరికీ కూడా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చిరుకానుకగా దీపావళి పండుగకు ఇవ్వాలని భావించడం జరిగింది అని అందుకే రెండు రోజులు ముందుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజలను ప్రభావితం చేస్తూ అత్యంత క్రియాశీలకంగా ఎంత కష్టం వచ్చినా నష్టం వచ్చిన మారుమూల గ్రామాల్లో సైతం మీ వానిని బానిని వినిపిస్తూ ప్రపంచానికి జరుగుతున్న వార్తలను విషయాలను తెలియజేస్తూ అత్యంత గొప్ప జర్నలిజానికి మారుపేరుగా మీరు ఉంటున్నందుకు ధర్మవరం నియోజకవర్గం ప్రజల తరఫున మీ అందరికీ కూడా ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ధర్మవరం నియోజకవర్గం లో ఎటువంటి సమస్యలు లేకుండా సమస్యల లేని రహిత నియోజకవర్గం గా ఆంధ్రప్రదేశ్లో 175 నియోజకవర్గాల్లో ఒక మోడల్ నియోజకవర్గంగా ఒక ఆదర్శవంతమైన నియోజక వర్గంగా తయారు చేయడంలో మీరు కూడా భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తరపున మిమ్మల్ని అందరిని కూడా విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

క్రిమి సంహారక మందు తాగి రైతు మృతి

విశాలాంధ్ర-గుడిబండ: మండలపరిధిలోని బి.టి. పల్లికి చెందిన రంగధామప్ప (68) సోమవారం తన పొలంలోని మల్బరీ షెడ్ శుభ్రం చేయడానికి వెళ్లి అతనికి ఆ సమయంలో నీళ్ళ దప్పిక ఉండగా అనుకోకుండా వారి మల్బరి షెడ్ వద్ద మల్బరి షెడ్‌కు శుభ్రం చేయడానికి ఉంచిన నీళ్ళ బాటిల్ లాంటి క్రిమి సంహారక (పార్మాలిన్) మందును అనుకోకుండా తాగడంతో అతనికి కడుపులో మంట, కళ్ళు తిరుగుతున్నాయి అని చెప్పగా, అతని బంధువులు చికిత్స కొరకు గుడిబండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో మార్గమధ్యంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై ముని ప్రతాప్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చట్ట పరిధిలో గ్రామ ప్రజలు జీవించాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామ ప్రజలందరూ కూడా చట్టపరిధిలోనే జీవించాలని, అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వారు సిబ్బందితో పాటు మండల పరిధిలోని పోతుల నాగేపల్లిలో గ్రామసభను ఏర్పాటు చేశారు. తదుపరి అక్కడి గ్రామ ప్రజలకు చట్టం పై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గొడవలకు దూరంగా ఉండాలని మధ్యానికి బానిస అవుతే కుటుంబం నాశనం అవుతుందని తెలిపారు. సైబర్ క్రైంపై కూడా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. చిన్నపాటి గొడవలకు కోర్టులకు ఎక్కొద్దని, సహనముతో సమస్యను పరిష్కరిస్తే తప్పక విజయం సాధిస్తారని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు జరగరాదని, నాటు సారా చేయరాదని, అక్రమంగా మద్యం విక్రయించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 27వ వారు లో వైయస్సార్ కాలనీలో బీసీ సంక్షేమ సంఘం సాకే రామచంద్ర అధ్యక్షులు మృతి చెందడంతో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నామాల శంకరయ్య ఆధ్వర్యంలో వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నామాల శంకర, నరసింహులు వారు మాట్లాడుతూ రామ్ చంద్ర హఠాత్ మరణం మా సంఘానికి తీరని లోటు అని, ఒక మంచి నాయకున్ని కోల్పోవడం మాకు చాలా బాధగా ఉందని వారు తెలిపారు. తదుపరి మృతి చెందిన సాకే రామచంద్ర భార్యకు రూ.11 వేలు, అందులో రూ.50 వేలు జిల్లా అధ్యక్షులు నామాల శంకర సొంత డబ్బులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. బీసీసంక్షేమ సంఘం పట్టణ కమిటీ రూ.6వేలు ఇవ్వడం జరిగిందన్నారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండి వెంకటేష్, జంగమన్న, తిరుపాల్, అన్నం లక్ష్మీనారాయణ, యోగానంద, రేగాటిపల్లి రవి, వెంకట్ రాముడు, నాగేంద్ర, నామాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు



విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక ఎల్సీ సర్కిల్లోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో స్వాగతోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ శ్రీ సాయి, డైరెక్టర్ జగదీష్, ప్రిన్సిపాల్ డా.జి.మల్లికార్జున, పేర్కొన్నారు. అనంతరం వారుమాట్లాడుతూ తొలుతాయి కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను సాదరంగా ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేజీబీవీ అధ్యాపకురాలు హరిని, మోడల్ కాలేజ్ అధ్యాపకులు కిరణ్ పాల్గొనడం జరిగిందని తెలిపారు. సీనియర్ జూనియర్ విద్యార్థులు కలిసి, మెలిసి, ఐక్యమత్యంగా, సమన్వయంతో చదువును కొనసాగించాలని తెలిపారు. అలాగే సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా ఉండేలా మలుచుకోవాలన్నారు. ఈ మధ్య విడుదలైన ఎస్కేయూనివర్సిటీ సెమిస్టర్ ఫలితాల్లో టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థినిలను మెమెంటోళ్ళతో ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక అధ్యాపకేతర బృందాన్ని అభినందన కృతజ్ఞతలను తెలిపారు. మున్ముందు కూడా ఈ కళాశాలకు మంచి విజయాన్ని చేకూర్చాలని వారు కోరడం జరిగిందన్నారు. విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అద్యంతం స్వాగతం శుభ వేడుకలు ఉత్సాహంగా ముగిశాయి.

భాధ్యతగా సేవ చేస్తా

విశాలాంధ్ర-తనకల్లు: సత్యసాయి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా మండలానికి చెందిన సి.గంగులయ్య ఎంపికయ్యారు.ఈ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ చేతన్ (ఎన్డీవో) కింద ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు సేవ చేయడం బాధ్యతగా తీసుకొని (పిఓఏ1989) సమస్యలపై నిరంతరం కృషిచేసి సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగుతానన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 29,అక్టోబరు 2024

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణం టీటీడి కళ్యాణ మండపంలో సోమవారం గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కు సంబంధించి నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ ఎబివిఎస్పి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 410 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని గుంతకల్లు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల ఒకేరోజు డివిజన్ స్థాయిలో జిల్లా అధికారులంతా అందుబాటులో ఉంటారన్నారు. కొద్దిరోజుల కిందట అనంతపురం ఆర్డీఓ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భవిష్యత్తులో మండల కేంద్రాలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను తక్షణం అధికారులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుంతకల్లు పట్టణం, మండల పరిధిలో ఎక్కువ అర్జీలు ప్రజల నుంచి రావడం జరిగిందని, సమస్యల పరిష్కారానికి తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కృషి చేయాలన్నారు. దీపావళి పండుగ సందర్భంగా అధికారులకు, జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ ముందస్తు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, పలు సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వినతి పత్రాలను అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం పిఎం జన్మన్ ప్రైమ్ మినిస్టర్ జన జాతి ఆదివాసి న్యాయమహా అభియాన్ కింద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2047 సంవత్సరం నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ పై రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. తదనంతరం మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గమనించండి, మీ కోసం.. ఉచిత అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎబివిఎస్పి శ్రీనివాస్, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, డిపిఎం ఆనంద్, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆదోని, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, డిటిసి వీర్రాజు, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యూవో రామాంజనేయులు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిఎల్డివోలు విజయలక్ష్మి, లలిత భాయి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్ లు రమాదేవి, శ్రీధర్ మూర్తి, మహబూబ్ బాషా, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి కోటను సందర్శించిన కేంద్ర పార్లమెంటరీ సలహా సభ్యులు

విశాలాంధ్ర-గుత్తి : అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ ఆదేశాలమేరకు సోమవారం ప్రాచీన గుత్తి కోటను కేంద్ర పార్లమెంట్ పరిశోధనకమిటీ సభ్యులు యతిన్ దీపక్, కుమారి దివిటిని సందర్శించారు. ముందుగా వారికి గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ ఆధ్వర్యంలో సంరక్షణ సమితి బృందం తో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రాచీనగుత్తికోటను సందర్శించారు. గుత్తి కొండ చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. అనంతరం పార్లమెంట్ పరిశోధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో గుత్తి కోట అభివృద్ధి గురించి మాట్లాడాలని గౌరవ పార్లమెంట్ సభ్యులు భావించి,అభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేయడానికి పరిశోధన సభ్యుల బృందం రాక హర్షనీయం. వారికి కోట లోని పురాతన ప్రదేశాలైన గుర్రపు శాల,మురారి రావు గద్దె, కిల్లా, తదితర ప్రదేశాల చరిత్ర ను కోట గైడ్ రమేష్ సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్ వివరించారు. ఈ కార్యక్రమం లో సాధన ఇంగ్లీష్ మీడియం కరస్పాండంట్ కృష్ణయ్య,గుత్తి కోట సంరక్షణ సమితి ఉపాధ్యక్షుడు కరిడికొండ సుధాకర్ నాయుడు,కోట వాస్తవ్యులు బాబా సాహెబ్, శేఖర్,పురావస్తు సిబ్బంది ఆంజనేయులు, పర్వీన్ బేగం,శ్రీరాములు,నరసింహ సంరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాస ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర-ఆత్మకూరు: మండల పరిధిలోని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాస ఉత్సవాలకు ఆలయ ఈవో బాబు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ఆహ్వానం పలికారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో కార్తీక మాస ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. దేవదాయ - ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో నవంబరు 07 నుంచి తేదీ 17 వరకు కార్తీక మాస విశేష పూజలు నిర్వహించనున్నారు. నవంబర్ 7న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం, నవంబర్ 10న శ్రీ సర్ప భూషణ రుద్ర సహిత సర్ప శాంతి హవనము, కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము, 17న శ్రీ తులసీ దామోదర కళ్యాణము, జ్వాలాతోరణం, కార్తీక కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ పూజలకు హాజరు కావలసిందిగా ఈవో ఎమ్మెల్యేకు ఆహ్వానం అందించారు. కార్తీక మాసం ప్రతి సోమవారం శ్రీమంజునాథ స్వామి వారికి రుద్రాభిషేకము ప్రతి ఆది, మంగళ వారాలలో స్వామివారికి క్షీరాభిషేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఓ తెలిపారు.

ఈ ప్రభుత్వంలోనూ అన్యాయం జరగాల్సిందేనా..!!

విశాలాంధ్ర-పెనుకొండ : ప్రభుత్వం మారినా ఎన్డీఏ సానుభూతిపరులకు పథకాలు అందకుండా పోతున్నాయని.. శ్రీ సత్యసాయి జిల్లాలోని 3 నియోజకవర్గాల

తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను సోమవారం పెనుకొండలో కలిశారు. గత వైసీపీ ప్రభుత్వంలో కక్ష సాధింపులతో ఎన్డీఏ సానుభూతిపరులకు సంబంధించిన రేషన్ కార్డులు ఇష్టానుసారం తొలగించారని.. దాని వలన నేటికీ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయన్నారు. ధర్మవరం, రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాలకు చెందిన అన్ని మండలాల కన్వీనర్లు, ముఖ్య నాయకులు పరిటాల శ్రీరామ్ తో సమావేశమై రేషన్ కార్డుల తొలగింపు అంశంపై చర్చించారు. అనంతరం అంతా కలసి పెనుకొండలోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఈసందర్భంగా పార్టీ సానుభూతిపరులకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. సూపర్ సిక్స్ పథకం అమల్లో భాగంగా పింఛన్ల పెంపు, ఈ దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుపై ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో హర్షం వ్యక్తమవు తోందని.. కానీ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు కొంతమందికి ఈపథకం విషయంలో అన్యాయం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో ఎంతో మంది టీడీపీ సానుభూతిపరులు, కార్యకర్తలకు సంబంధించిన రేషన్ కార్డులు తొల గించారన్నారు. అర్హత ఉన్నా.. వారికి సంక్షేమ పథకాలు అందకుండా చేసేందుకు ఇలా చేశారన్నారు. దీని కారణంగా వారు గత ఐదేళ్లలో ఎంతో నష్టపోయారని.. పైగా అర్హత లేని వైసీపీకి చెందిన ఎంతో మందికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేశారన్నారు. వారికి అర్హత లేకపోయినా సంక్షేమ పథకాలు తీసుకున్నారని... ఇందులో నేటికీ ఎలాంటి మార్పు లేదని వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా.. వారికి ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లో కూడా వారికి అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. అందుకే గత వైసీపీ ప్రభుత్వంలో తొలగించిన తెల్ల రేషన్ కార్డులను పునరుద్ధరించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అర్హత ఉన్న వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని.. అదే సందర్భంలో ఇన్ని రోజులు అర్హత లేకున్నా రేషన్ కార్డుల ద్వారా లబ్ధి పొందిన వారి కార్డులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు చెప్పిన అన్ని అంశాలు విన్న తర్వాత కచ్చితంగా ఈవిషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల తొలగింపు వలన ఎంతో మందికి అన్యాయం జరిగిందన్నారు. అందుకే తామంతా కలిసి ఈ విషయాన్ని ప్రభుత్వంలో అందరి దృష్టికి తీసుకెళ్తున్నట్టు వివరించారు..

కచ్చితంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా.. మంత్రి సవిత..పరిటాల శ్రీరామ్, మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు తీసుకొచ్చిన ఈ అంశాన్ని కచ్చితంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి సవిత అన్నారు. కార్యకర్తల మనోభావాలు, వారి కష్ట నష్టాలు చూడటంలో దివంగత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ఎప్పుడూ ముందుండే వారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు ఆయన బాటలోనే పరిటాల శ్రీరామ్ కూడా కార్యకర్తలు పడుతున్న ఇబ్బందిని ప్రతి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తుండటం చాలా అభినందనీయమన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రితో చర్చించి.. రేషన్ కార్డులు, పింఛన్లు పునరుద్ధరించేలా నా వంతుగా ప్రయత్నిస్తానన్నారు. మరోవైపు గత ప్రభుత్వంలో లాగా మనం కక్ష సాధింపులకు పోకుండా.. జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేద్దామని మంత్రి సవిత అన్నారు.

ఆర్టీసీ బస్సులు ప్రారభించిన మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ : స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద నూతన 2 ఆర్టీసీ

బస్సులను సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత శాఖ మంత్రి సవిత తను స్వయంగా బస్సును నడిపి జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేసినా, మౌలిక వసతులు కోసం రూపాయి ఖర్చు పెట్టలేదు. రోజు లక్షల మందిని చేరవేసే ఆర్టీసీలో కొత్త బస్సులు అనేవి కొనకుండా వదిలేసారు. కూటమి ప్రభుత్వం రాగానే, ఆర్టీసీ ప్రయాణికులకు ఇబ్బందులు లేని ప్రయాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా 400 కొత్త ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసారని మంత్రి తెలియచేసారు. ఇందులో ఒక బస్సు పెనుకొండ నుండి తిరుపతికి మరొక బస్సు పెనుకొండ నుండి కర్నూల్ కు తిరుగుతాయని మంత్రి తెలియజేశారు, అదేవిధంగ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో మరిన్ని సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియచేసిన మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు రీజనల్ మేనేజర్ మధుసూదన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కె.శివరంలో చెరువులో చేపల పెంపకంవేలంపాట

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధి లోని కే. శివరం గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు చెరువుల్లో చేపల

పెంపకమునకు సోమవారం బహిరంగ వేలం పాటను గ్రామపంచాయతీ సర్పంచ్ మంజులచిత్తన్నయాదవ్ అధ్యక్షతన ఈఓఆర్డి నాగముని సమక్షంలో గ్రామ కార్యదర్శి నాగమణీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కె. శివరం చెరువులో చేపల పెంపకం నకువేలంపాటద్వారా సుంకహట్టి రమేష్ మూడు లక్షల డెబ్బై మూడు వెలు పేలుబండ చెరువు నందు చేపల పెంపకం నాకు పేలుబండ రమేష్ కు యనబై వేలు, నాగవనపల్లి చెరువులో చేపల పెంపకం నాకు రంగస్వామికిముప్పై మూడు వేల వంతున వేలం దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి మాజీ సర్పంచ్ ఈరన్న మరియు గ్రామ ప్రజలు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించి విద్యార్థుల యొక్క సమస్యలు పరి ష్కరించారని కోరుతూ వినతి పత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం నందు పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలి ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు 3 వేలకు పెంచాలి ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హర్ష కుమార్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్ఐవి రహిత జిల్లాగా మారుద్దాం..!

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్య సాయి జిల్లాని హెచ్ఐవి లేని జిల్లాగా మారుద్దామని డిఎం అండ్ మంజువాణి పేర్కొన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో పి.ఎం.పి.ఎస్. ఈ పైన కమ్యూనిటీ అడ్వైజరీ బోర్డు మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఎం,హెచ్.ఓ డా.మంజీవాణి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు .హెచ్ఐవి రహిత జిల్లాగా మరియు ఏ ఒక్కరు హెచ్ఐవి తో జీవించకుండా తగు జాగ్రత్తలు తీసుకొనెలా నియంత్రణ కార్యక్రమాలు అన్ని సంస్థలు చేపట్టాలన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ ప్రోగ్రాం అధికారి శ్రీ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏపీ సాక్స్ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న నివారణ కార్యక్రమాలు అన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు తీసుకెళ్లి హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. మరియు సియాజి క్యాబ్ కమిటీ మీటింగ్లను మరియు హెచ్ఐవి నివారణలో ప్రతి ఒక్కరు ముందుకు వెళుతూ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ కమిటీ మీటింగ్ నందు సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ ఎంపీ ఎస్సీ ప్రోగ్రాం ని జయప్రదం చేయాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమానికి ఏఆర్టి సెంటర్ మరియు ఐసిటిసి ప్రివెన్షన్ యూనిట్స్ మేనేజర్స్ మరియు కమ్యూనిటీ మెంబర్స్ పాల్గొనడం జరిగింది . చైల్డ్ ఫండ్ ఇండియా నెట్వర్క్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసి తగు సూచనలు తీసుకోవడం జరిగింది. కార్యక్రమానికి పి.యు పిఎమ్స్ ఆంజనేయులు మరియు ఎం..ఈ అశోక్ తిప్పేస్వామి నవీన్, శ్రీనివాసులు, డిఆర్పి రమేష్ పాల్గొనడం జరిగింది.

పేదలు తినే అన్నంపై దుష్ప్రచారం చేస్తారా-అర్బన్ ఎమ్మెల్యే ఆగ్రహం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పేదలకు మూడు పూటలా కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్ భోజనం నాణ్యత లేదని దుష్ప్రచారం చేస్తారా అంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన సోమవారం మధ్యాహ్నం నగరంలోని ఓల్డ్ టౌన్ గుత్తి రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు, అధికారులు వచ్చారు. అక్కడ భోజనం నాణ్యతను పరిశీలించారు. ఆయన స్వయంగా అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యత పై అక్కడ తింటున్న కూలీల అందరిని అడిగి ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ భోజనం బాగుందని చెప్పారు. అలాగే క్యాంటీన్ లో శుభ్రతను కూడా ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు అయిన తర్వాత ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. ముఖ్యంగా భోజనం నాణ్యత పై ప్రతి ఒక్కరి నుంచి సంతృప్తి కనిపిస్తోందన్నారు. గత ఐదేళ్లుగా ఈ క్యాంటీన్లు లేక ఎక్కువ ధర పెట్టి హోటళ్లలో భోజనం తినలేక అర్ధాకలితో ఉండేవారని.. కానీ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు. కానీ దీనిపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇది ఎంత మాత్రం సరికాదని దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పెద్దాయని భోజనం బాగుందని చెబితే.. దానిని మరో రకంగా ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు అదే పెద్దాయనతో నేను మాట్లాడితే.. భోజనం చాలా బాగుందని.. గతంలో కూడా ఇదే విషయాన్ని చెప్పానన్నారు. అ నాణ్యతలో ఎక్కడా రాజీలేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకే మూడు పూటలా భోజనం పెడుతున్నారన్న సంతృప్తి..ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందని దగ్గుపాటి అన్నారు. త్వరలోనే మరో రెండు అన్న క్యాంటీన్ లను నగరంలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్,టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, కురుబ యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇస్మాయిల్, పోతుల మంజునాథ్, సుంకన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిటి సంస్థ నిర్మిస్తున్న డ్యాములకు భూమి పూజ చేసిన ఛవ్వా గోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని కోన ఉప్పలపాడు పంచాయతీ పరిధిలోని ఓబులాపురంలో ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ. 40 లక్షలతో భూగర్భ జలాల అభివృద్ధికి చెక్ డ్యాములు నిర్మాణానికి ముఖ్య అతిథులుగా క్లాస్ వన్ కాంట్రాక్టర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి హాజరై భూమి పూజ చేసి సోమవారం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చవ్వ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీలోని రైతులకు ఆర్డిటి సంస్థ ఎంతో మేలు చేస్తోందని గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయానికి ,తాగునీటికి ఆర్డిటి సంస్థ తమ వంతు సహాయ సహకారాలు గ్రామ ప్రజలకు అందిస్తోందన్నారు. వారికి మా గ్రామ పంచాయతీ ప్రజలు రుణపడి ఉన్నారని తెలిపారు. ఆర్డిటి సేవలను పూర్తిస్థాయిలో అందించేలా కృషి చేయాలని యాడికి మండల ప్రజలకు పేదరికం నుండి అభివృద్ధి పతం వైపు నడిపించేందుకు సహాయపడాలని ఆర్ డి టి సంస్థ నిర్వాహకులను కోరారు. ఈకార్యక్రమంలో ఎకాలజీడైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి.టెక్నికల్ డైరెక్టర్ మురళీధర్.సెక్టర్ టీం లీడర్ ఇంజనీర్ బాలాజీ నాయుడు. మున్నూరు స్వామి. ఉప్పలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ రామాంజనేయులు. మాజీ సర్పంచ్ రామకృష్ణ. రాయలసీమ జిల్లాల యువసేన అధ్యక్షులు గండికోట లక్ష్మణ్. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నరసింహ. ఉప్పలపాడు గ్రామ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి. రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-పామిడి : మాదకద్రవ్యాల వినియోగం అనర్థాల

గురించి అవగాహన కార్యక్రమం ప్రధాన ఉపాధ్యాయులు రామ్ కుమార్ ఆధ్వర్యంలో టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తు, గంజాయి, డగ్స్ వినియోగం పెరగడం, విద్యార్థులు, యువత వాటి బారిన పడటం ఆందోళనకరమని తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు, కదలికలపై, చెడు మార్గాల వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాల వల్ల యువత శారీరకంగానూ, మానసికంగానూ తీవ్రంగా బలహీన పడిపోతారని, భవిష్యత్తు నాశనం అవుతుందని, ఇటువంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు సరఫరా చేసినా, అమ్మినా, సేవించినా చట్టపరమైన శిక్షలకు గురవుతారని తెలిపారు

ఈ-సమర్థతో సుపరిపాలన

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: ఈ-సమర్థ సుపరిపాలన, డిజిటల్ క్యాంపస్కర్ విద్యార్థులకు వేగవంతమైన సమాచారాన్ని అందిస్తుందని ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావుపేర్కొన్నారు. సోమవారం విశ్వవిద్యాలయం ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు ఐసిఐసిఐ బ్యాంకు పైనాన్స్ అధికారులు ఉపకులపతి తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యా సంస్థల అనుసంధానం. సమర్థ్ భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న డిజిటల్ క్యాంపస్‌గా మారుతున్న ఉన్నత విద్యా సంస్థల పరివర్తనలో ఉత్ప్రేరకంగా ఉంటుందని, సమర్థ్ అనేది సుపరిపాలన యొక్క డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ని అమలు చేయడానికి విశ్వవిద్యాలయాలు హెచ్ఇఎల్ల ఉజ్వల ప్రగతికి నాంది అవుతుందన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన

విశాలాంధ్ర-బుక్కపట్నం: సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, ఏఎస్పై మస్తాన్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తదానం పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల జరిగే ప్రయోజనాల గురించి వివరించి, రక్తం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం 20 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓబులేసు, అధ్యాపకులు, రాజ్ మహమ్మద్, దస్తగిరి, శ్రీనివాసులు, గంగరాజు భాస్కర్ నాయక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పాఠశాలలు కళాశాలలో చదివే విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, ఉపాధ్యాయులు పవన్ కుమార్ తెలిపారు. కొత్తచెరువు లోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు యొక్క సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని తక్షణమే ఫీజు రీజన్మెంట్ వసతి దీవెన అమ్మ ఒడి వాటిని ఇవ్వాలని కోరారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఈపెండింగ్ నిధులు విడుదల చేస్తామని చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అవుతున్న వీటిని పరిష్కరించడంలో విఫలమైనరన్నారు. ఈవిద్యాసంవత్సరానికి ఒకటి మూడు ఐదు సెమిస్టర్ పరీక్షల ఫీజులు కట్టాలని, యూనివర్సిటీ నుండి సర్కులర్ వచ్చిందన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని, విద్యార్థులను యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నయన్నారు. పెండింగ్లో ఉన్న ఈ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు కోరారు. వీటి పైన ప్రభుత్వం స్పందించకపోతే నవంబర్ ఆరవ తేదీ చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ నిధులను విడుదల చేయాలని వారు కోరారు.

వైసీపీ తప్పిదాలతోనే.. రైతుల కంట కన్నీరు-మంత్రి సవిత

విశాలాంధ్ర-సోమందేపల్లి: సోమందేపల్లి లోని చెరువు కింద ఉన్న హంద్రీ-నీవా కాలువను,రైతులు వేసిన పంట పొలాలను సోమవారం రాష్ట్ర బీసీ చేనేత శాఖా మంత్రి సవిత హంద్రీనీవా సుజల స్రవంతి అధికారుల తోనూ తెలుగుదేశం పార్టీ నాయకులతోను కలసి పరిశీలించారు మంత్రి మాట్లాడుతూ హంద్రీ-నీవా కాలువ త్రవ్వేటపుడే తమ ఆవేదనను నాయకుల దృష్టికి తీసుకెళ్ళా మని,కాలువ త్రవ్వే అధికారులకు వినతి పత్రం అందించామని,10 సంవత్సరాలు గడుస్తున్న తమ కష్టాలు తీరలేదని,తమ పంట పొలాలకు నీరు లేక నష్ట పోతున్నామని మంత్రి సవితతో మొర పెట్టుకున్నారు రైతులు,ఈ సందర్భంగ మంత్రి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ ఈఈ శ్రీనివాసులతో మాట్లాడుతు రైతులు కష్టాలు పడకూడ దని,వెంటనే రైతు పంట పొలాలకు వెంటనే నీరు అందేలా చూడాలన్నారు,అనంతరం విలేఖరులతో మాట్లాడుతు గత పాలకులు చేసిన తప్పులు వల్లే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు,రైతులు కష్టపడుతున్నారని,మా నాయకుడు, సియం చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరు బాగుండాలనే లక్ష్యంతో కష్టపడుతు న్నారని,సోమందేపల్లి చెరువు కింద ఉన్న దాదాపు 500 ఎకరాల పంట పొలాలకు నీరు వచ్చేలా కృషీ చేస్తామని,రైతు ఆనందంగ ఉంటే దేశం,రాష్ట్రం సుభిక్షంగ ఉంటుద న్నారు,రైతుల పొలాలను చూపిస్తు,వీరి సమస్యను మంత్రి సవితకు దగ్గరుండి క్షుణ్ణంగ వివరించారు, హిందూపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శీ నీరుగంటి చంద్రా,ఈ కార్యక్రమంలో మాజి జెడ్పీటీసి వెంకట రాముడూ,కన్వీనర్ సిద్ద లింగప్ప,పట్టణ అద్యక్షులు వడ్డి సూరీ,డీవీ ఆంజనేయులు, శ్రీరాములూ, సంజీవరెడ్డి, హరికృష్ణ,గంగమ్మగుడి పూజారీ,కోతుల మూర్తి,మాజి ఎంపిటిసి కిష్ట,పూజారీ మురళి,మద్దిలేటీ,చెన్నాపురం అంజి, నాయకురాలు అనుసూయ తదితరులు పాల్గోన్నారు.